

దుమ్మురేపుతున్న కబడ్డీ కూత..వివరాలు 2వ పేజీలో

keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
ఆదివారం , 30 అక్టోబర్ 2022 సమగ్ర తెలుగు దినపత్రిక

## దేశ సమైక్యత కోసమే

# జోడో పాదయాత్ర

### మధిర విలేకరుల సమావేశంలో అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

దేశ సమైక్యతను కాపాడటం కోసమే కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జోడో పాదయాత్ర ప్రారంభించడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ నాయకులు అమ్మ ఫౌండేషన్ చైర్మన్ సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని పేర్కొన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జోడే పాదయాత్ర తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ఈ నెల 31వ తేదీన హైదరాబాదులో కొనసాగే రాహుల్ పాదయాత్రకి ఖమ్మం జిల్లా పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై రాహుల్ గాంధీ పాదయాత్రలో పాల్గొంటారన్నారు. సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మధిర నియోజకవర్గం నుండి భారీ స్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తలను రాహుల్ పాదయాత్రకు తరలిస్తున్నట్లు ఆమె తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం విభజించు పాలించనే సిద్ధాంతాన్ని అమలు



చేస్తుందన్నారు. రైతులను ఉద్యోగులను కార్మికులను వ్యాపారులను ఇలా ప్రతి వర్గాన్ని పీడిస్తుందన్నారు. దేశ సంపదన ఒకరిద్దరు బడా బాబులకు దోచిపెడుతుందని ఆమె విమర్శించారు. లౌకిక భారతదేశంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు కలిగించే విధంగా కాంగ్రెస్ పార్టీ గతంలో పాలన చేసిందన్నారు. ప్రస్తుత మోడీ పాలనలో రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచి పేద ప్రజలపై అదనపు భారం మోపిందన్నారు. గతంలో స్వతంత్రం కోసం మహాత్మా గాంధీ ప్రజా సమస్యలపై వైయస్ రాజశేఖర్ రెడ్డి మధిర సమస్యలపై మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ ధారా బాలరాజు కోనా ధని కుమార్. మునుగోటి వెంకటేశ్వరరావు అద్దంకి రవికుమార్ నిడమానూరి వంశీ కర్నాటి రామారావు దుంప వెంకటేశ్వర్ రెడ్డి ఐలూరు సత్యనారాయణ రెడ్డి. సూర్యదేవర కోటేశ్వరరావు షేక్ జహంగీర్ బిట్రా ఉద్దండయ్య. మాజీ సర్పంచ్. నువ్వా వెంకయ్య బాబు. గద్దల లాలయ్య. ఎస్కే ఫయాజ్. ఎస్.కె మదర్ సాహెబ్. ఆదిమూలం శ్రీనివాస్. పుల్లూరి బాబు. మోదుగు బాబు. ఆదూర్ శ్రీనివాస్. మైలవరపు చక్రి పగిడిపల్లి డేవిడ్. పుట్ట పుల్లారావు. బండారు నరసింహారావు. బాణావత్ రమణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ప్రచారంలో టాప్ గేర్‌లో

# దూసుకెళ్తున్న మంత్రి పువ్వాడ

**ఖమ్మం, కెరటం న్యూస్**

మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా మండలంలోని కొరటికల్ గ్రామంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శనివారం సాయంత్రం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. రెండు వేల రూపాయల పింఛన్ ఇస్తున్న సీఎం కేసీఆర్‌కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని మంత్రి కోరారు. మోటర్లకు మీటర్లు పెట్టె బీజేపీని తరిమికొట్టాలి అని హితువు పలికారు. గ్రామంలో మంత్రి శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ కలియదిరిగి ఓటర్లను కలిసి ఓట్లు



అభ్యర్థించారు. జనంతో మమేకమవుతూ కష్టసుఖాల్లో ఇంటి పార్టీగా టీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసాను అందిస్తున్నారు. కారు గుర్తుకు ఓటేసి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులకు తోడుగా వచ్చి మంత్రి అజయ్ ప్రజలతో మమేకమ వుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ మోసాలను ఓటర్లకు తెలియజేస్తూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్నారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి స్వాగతం పలుకుతున్నారు. అన్ని వర్గాల ప్రజలు సీఎం కేసీఆర్ పాలనకు జేజేలు కొడుతున్నారు.

గులాబీ పార్టీని ఎలాగైనా గెలిపించుకోవాలనే కసి కార్యకర్తలతోపాటు సామాన్య ఓటర్లలోనూ కనిపిస్తున్నది. నేడు ఉదయం 6 గంటల నుంచే టీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి మంత్రి పువ్వాడ అజయ్ కదనరంగంలోకి దిగారు.





# సిఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్



**ఖమ్మం, కెరటం న్యూస్**

ఖమ్మం, అక్టోబర్ 29: 2021-22 వానాకాలం సీజన్ కు సంబంధించి భారత ఆహార సంస్థ కు సిఎంఆర్ లక్ష్యం మేరకు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో అధికారులు, మిల్లర్లతో సిఎంఆర్ అందజేయడంపై అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత ఆహార సంస్థకు సిఎంఆర్ నిర్ణీత కాలవ్యవధిలోగా అందించాలన్నారు. జిల్లాలో 1,86,627 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ కు గాను ఇప్పటివరకు 1,59,344 మెట్రిక్ టన్నులు (85%) అందించినట్లు, మిగులు 27,273 మెట్రిక్ టన్నులు మిల్లర్లు త్వరితగతిన అందజేయాలని ఆయన తెలిపారు. మిల్లర్ల వారిగా కేటాయించిన లక్ష్యం మేరకు వెంటనే చర్యలు చేపట్టి సిఎంఆర్ అందజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ సోములు, అధికారులు, మిల్లర్లు పాల్గొన్నారు.

# దుమ్ము రేపుతున్న కబడ్డీ కూత

- ◆దుమ్మురేపుతున్న కబడ్డీ కూత...!
- ◆హెూరాహెూరీగా సాగుతున్న మ్యాచులు
- ◆కూతతో ఒకరు... తొడగొడుతూ మరొకరు...
- ◆సెమీస్ దశకు చేరుకున్న పోటీలు
- ◆పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అతిథ్యం పై ప్రశంసలు
- ◆కామెంట్రీతో అదరగొడుతున్న బ్రహ్మన్న

వనంనాగయ్య, కెరటం న్యూస్




కబడ్డీ కూత దుమ్మురేపుతుంది... నువ్వా నేనా సై అంటూ క్రీడాజట్లు తమ సత్తా చాటుతున్నాయి. ప్రతీ మ్యాచ్ ప్రారంభం నుంచి ముగిసే వరకు ఉత్కంఠ భరితంగా సాగుతున్నాయి. కబడ్డీని చూసేందుకు వీక్షకులు ఆసక్తి చూపుతున్నారు. డే అండ్ నైట్ కొనసాగుతున్న పోటీలు పురుషులు, మహిళల విభాగంలో సెమీస్ దశకు చేరుకున్నాయి.

**కూతతో ఒకరు... తొడగొడుతూ మరొకరు...**

పోటీలు ఆద్యంతం రసవత్తరంగా సాగుతున్నాయి. ఆయా జట్లలోని క్రీడాకారులు తమ ఆట తీరుతో వ్యక్తిగత నైపుణ్యాన్ని కనబరుస్తు శెహెూభాష్ అనిపించు కుంటున్నారు. కూతతో ఒక జట్టు క్రీడాకారుడు సవాల్ విసురుతూంటే... ప్రత్యర్థి జట్టులోని మరొక క్రీడాకారుడు తొడగొడతూ సవాలుకు ప్రతిసవాల్ విసురుతున్నాడు. ఇలా ప్రతీ జట్లలోని క్రీడాకారులు తమ జట్టు గెలుపుకోసం పోరాడుతున్నారు.

**సెమీస్ దశకు పోటీలు...**

పూల్ 'ఏ',పూల్'బీ'ల వారీగా పురుషులు, మహిళల విభాగాల్లో సాగుతున్న పోటీలు సెమీస్ దశకు చేరుకున్నాయి. పురుషుల లీగ్ మ్యాచ్ లు 20, మహిళల లీగ్ మ్యాచ్ లు 20ని నిర్వాహకులు రెండోరోజైన శనివారం విజయ వంతంగా పూర్తిచేశారు. ఈ టోర్నమెంట్ లో 58మంది జాతీయ, అంతర్జాతీయ అనుభవం కలిగిన రిఫరీలు హాజరై ఎలాంటి విమర్శలకు తావు లేకుండా పోటీలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు.

**పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అతిథ్యం పై ప్రశంసలు...**

పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్రస్థాయి కబడ్డీ ఛాంపియన్ షిప్స్ ట్రోఫీకి ప్రయోజకులుగా వ్యవహరిస్తున్న పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అతిథ్యంపై ప్రశంసల జల్లు కురుస్తుంది. పోటీలకు హాజరైన పురుషులు, మహిళా క్రీడాకారులకు వేరువేరుగా కల్పించిన వసతి బాగుందంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వీరితో పాటు రిఫరీలకు కల్పిస్తున్న సౌకర్యాలపై కూడా సంతృప్తి వ్యక్తమవుతుంది.

**పసందైన వంటకాంబు...**

పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులు, రిఫరీలకు, అతిథులకు ఏర్పాటు చేసిన వంటకాలు కూడా నోరూరించేలా ఉన్నాయి. ఉదయం వేళ ఇడ్లీ, వడ, దోశ, బొండా లాంటి టిఫిన్లతో పాటు మధ్యాహ్నం, రాత్రి వేళల్లో వెజ్, నాన్ వెజ్ తో పలురకాలైన వెరైటీ వంటకాలను నిర్వాహకులు హాజరైన వారికి రుచి చూపిస్తున్నారు.

**బ్రహ్మన్న కామెంట్రీ అదుర్స్...!**

తుళ్లూరి బ్రహ్మయ్య అలియాస్ బ్రహ్మన్న పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వహక బాధ్యుల్లో ఒకరు.... ఒకవైపు పోటీల విజయవంతానికి కృషిచేస్తూనే మరోవైపు తన కామెంట్రీతో పోటీలను రక్తి కట్టిస్తున్నారు. మ్యాచులు జరుగుతున్న సమయంలో తన అద్భుతమైన వాక్ చాతుర్యంతో ఆకట్టుకుంటున్నారు. మ్యాచ్ ఆరంభం నుంచి పూర్తయ్యే వరకు ఎప్పటికప్పుడు తాజా స్కోర్లతో పాటు నవ్వులు పూయించే హాస్యాలను వెదజల్లుతున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే కబడ్డీ మ్యాచ్ లే కాదు బ్రహ్మన్న కామెంట్రీ కూడా వీక్షకులను కనువిందు చేస్తుంది.

**పోటీల సజావుకు ముఖ్య బాధ్యులు వీరే...**

సజావుగా సాగుతున్న ఈ పోటీల నిర్వహణకు పీఎస్ఆర్ ట్రస్ట్ బాధ్యులతో పాటు పీఎస్ఆర్ యూత్ బాధ్యులే కీలకం. ప్రధానంగా పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, ట్రస్ట్ బాధ్యులు మువ్వా విజయబాబు, తుళ్లూరి బ్రహ్మయ్య, బొర్రా రాజశేఖర్, మద్దినేని బేబి స్వర్ణకుమారిలతో పాటు ఇంకా అనేక మంది పొంగులేటి అనుచరులు, అభిమానులు పోటీల విజయవంతానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. క్రీడాకారులకు, అతిథులకు, వీక్షకులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా కావాల్సిన అన్ని ఏర్పాట్లును చేస్తు పొంగులేటి పై తమకున్న అభిమానాన్ని చాటుకుంటున్నారు.







# మాలలు సంఘటితం కావాలి

## ప్రముఖ హైకోర్టు న్యాయవాది పల్లా రాజశేఖర్



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం జిల్లా మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నగరంలోని అంబేద్కర్ భవనంలో కే. రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హైకోర్టు న్యాయవాది పల్లా రాజశేఖర్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలలందరూ మంచికి మారుపేరైన వారు అని అందరూ ఒకే గొడుగు కిందకి రావలసిన అవసరం ఉందని కలిసి ఉంటే కలదు సుఖమని ఐకమత్యమే మహాబలమని మనమందరం అంబేద్కర్ బాటలో నడవాలని ఓట్లు మావే సీట్లు మావే అని సంఘటితంగా అనగానే జనాలందరూ ఒకటవ్వాలని సూచించారు. అలాగే గ్రామాల నుండి పట్టణాల వరకు నగరంలో కూడా మాల మహానాడు కమిటీలు వేసుకోవాలని మన వచ్చిన సమాజానికి మనం ఎంతోకొంత సేవలు అందించాలని అలాగే మాలలు ప్రభుత్వ పథకాలైన ఉదాహరణకు డబుల్ బెడ్ రూములు, దళిత బంధు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వచ్చే రుణాలు మాలలకు తక్కువ సంఖ్యలో ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందరం ఐక్యంగా ఉండి వర్గీకరణ వ్యతిరేకంగా జరిగే పోరాటంలో తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. అలాగే పాలేరు మొదటి ఎమ్మెల్యే స్వర్గీయ రెంటాల బాల గురుమూర్తి విగ్రహాన్ని ట్యాంక్ బండిమీద ప్రతిష్టించాలని, కొత్త కలెక్టరేట్ లో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించాలని భారత పార్లమెంట్ భవనానికి రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి యొక్క పేరును పెట్టాలని అలాగే శిథిలావస్థకు చేరిన అంబేద్కర్ భవనాన్ని మరమ్మతు చేయించాలని తీర్మానం చేశారు. అలాగే వచ్చే డిసెంబర్ అంబేద్కర్ వర్ధంతి నాటికి మాలల సింహ గర్జన పేరుతో జిల్లా మహాసభను జరపాలని ఈ లోపు గ్రామ పట్టణ మండల డివిజన్ కమిటీలు పూర్తి చేయాలని ఈ బాధ్యతను విశ్రాంత ఉద్యోగులతో ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు, విశ్రాంతి ఉద్యోగులు, యువకులు,మాల నాయకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని సమావేశం ను విజయవంతం చేశారు.



# 31న ఛలో భారత్ జోడో యాత్ర

## డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ పిలుపు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

దేశ సమైక్యతకు, ప్రజాస్వామ్య పరిరక్షణకు కుల, మత ,ప్రాంత భేదభిప్రాయాలకు అతీతంగా సమస్త జాతిని ఏకం చేసుకుంటూ సాగుతున్న భారత్ జోడో యాత్రకు ఈ నెల 31న భారీగా తరలి రావాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ శనివారం పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. నాటి మహాత్మా గాంధీ చేపట్టిన దండి సత్యగ్రహాన్ని తలపించేలా సాగుతున్న ఈ యాత్రకు మన ఖమ్మం పార్లమెంటు నియోజక వర్గ మాజీ పార్లమెంటు సభ్యులు, మాజీ మంత్రి వర్తకులు, ప్రస్తుత/ మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత/మాజీ జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, ప్రస్తుత/ మాజీ బ్లాక్/మండల/ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు, కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకూ సాగుతున్న ఈ యాత్ర ప్రస్తుతం తెలంగాణలోకి ప్రవేశించిందని తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 31 షాద్ నగర్ పరిధిలో కొత్తూరు లో ప్రారంభమయ్యే యాత్రలో ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ ప్రజలకు రాహుల్ గాంధీతో కలిసి నడిచే అవకాశం కల్పించారని కాంగ్రెస్ అభిమానులు నాయకులు కార్యకర్తలు అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు అందర్నీ సమన్వయ పరుచుకొని వేలాది సంఖ్యలో తరలిరావాలని పిలుపు నిచ్చారు.

# డిసెంబర్ 13-16 వరకు హైదరాబాద్ లో ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలు



ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభల లోగోను ఆవిష్కరిస్తున్న నాయకులు

**హైదరాబాద్, కెరటం న్యూస్ ప్రతినిధి**

డిసెంబర్ 13-16 వరకు తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ లో ఎస్ఎఫ్ఐ జాతీయ 17వ మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభలలో దేశ విద్యారంగంలో ఎన్ఈపీ పేరుతో అసమానతలు పెంచి ,విభజన చేసే విధానాలను బిజెపి తీసుకుని వస్తుంది. ప్రభుత్వ విద్యారంగాన్ని విస్మరించి కార్పోరేట్ శక్తులకు విద్యారంగాన్ని ధరాదత్తం చేస్తుందని ఎస్.ఎఫ్.ఐ. ఆలిండియా అధ్యక్షుడు వి.పి.సాను అన్నారు. ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభల లోగో ను సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వి.పి.సాను మాట్లడుతూ "దేశంలో గత 8 యేండ్లలో బిజెపి ప్రభుత్వం విద్య,ఉపాధి రంగాలను నిర్లక్ష్యం చేసిందని అన్నారు. యూనివర్శిటీలను నిర్లక్ష్యం చేస్తూ నిధులు ఇవ్వకుండా భారీగా ఫీజులు పెంచి విద్యకు పేద ప్రజలను దూరం చేసే విధానాలు చేపడుతుంది. 17వ మహాసభ " అందరికీ విద్య, అందరికి ఉపాధి , దేశం అందరం ఐక్యం చేద్దాం" అనే నినాదాన్ని తీసుకుందని ఈ మహాసభలలో దేశంలో విద్యా వ్యాపారీకరణ, కార్పోరేటీకరణ, విద్యారంగంలో కషాయికరణకు వ్యతిరేకంగా ఉద్యమించ నున్నట్లు సాను తెలిపారు. నూతన విద్యావిధానం పేరుతో ఆరెస్సెస్ భావాజాలన్ని విద్యలో ప్రవేశపెట్టి సిలబస్ ఉన్న ఉన్నత స్థాయి విద్యాసంస్థలలో ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయకుండా ఉన్నత విద్యలో అణాగారిన వర్గాలకు ఈ విద్యాసంస్థలలో స్థానం లేకుండా చేస్తున్నారు. ఆరెస్సెస్ చెందిన వ్యక్తులను యూజీసీ చైర్మన్ గా నియమించి యూని వర్శిటీలలో ప్రజాస్వామ్య వాతవరణాని లేకుండా చేస్తుందని సాను తెలిపారు. దేశంలో 29 రాష్ట్రాల నుండి 1000 పైగా ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరైతారని సాను తెలిపారు.

### లోగో ప్రత్యేకత:

లోగో ప్రత్యేకతను గురించి ఆయన వివరించారు. లోగోలో ఉన్న వివిధ రకాల రంగులు భారతదేశం ఉన్న జీవవైవిధ్యం ను సూచిస్తూ దేశంలో ప్రజలంతా ఒక్కటేనని, యేలాంటి విభజన, వివక్షత లేదు మేమంతా భారతీయులమని సూచిస్తుందని తెలిపారు భార స్వాంత్రత్యయోద్యమ లక్ష్యాలను సాధించడం కోసం విద్యార్థులు ఐక్యం కావాలనే నినాదాని సూచిస్తుంది అని తెలిపారు. ఎస్.ఎఫ్.ఐ. తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష్యా, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి.నాగరాజు మాట్లడుతూ తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ఆలిండియా మహాసభలను నిర్వహిస్తున్నామని ఉద్యమాల పురిటిగడ్డ ఉస్మానియా లో ఈ మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభల సందర్బంగా తెలంగాణ రాష్ట్రంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ. రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి,హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కె.అశోక్ రెడ్డి, అద్యక్షుడు లెనిన్ గువేరా, ఆహ్వాన సంఘం ట్రెజరర్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ ఉపాద్యాక్షుడు ఎం.డి.జావేద్,రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్ తదితరులు పాల్గోన్నారు.

# నగర శివారులలో ప్రభుత్వ పాఠశాల స్థాపించాలి




**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం నగరం విస్తృతంగా పెరుగుతున్నందున గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి నగరంలో స్థిరపడే పేదల పిల్లల కోసం, నగర శివారు ప్రాంతాల్లో అవసరమైన మేరకు ప్రభుత్వ పాఠశాలలు స్థాపించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఖమ్మం నగర యూనిట్ మహాసభ డిమాండ్ చేసింది. స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో వి.నరసింహారావు అధ్యక్షతన జరిగిన మహాసభలో జిల్లా అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ.. పేదలకు అవసరమైన మేర పాఠశాలలు వైద్యశాలలు శివారు ప్రాంతాల్లో నెలకొల్పాలని జిల్లా అధికారులను కోరారు. అదేవిధంగా ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన విధంగా ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు, నియామకాలు చేపట్టాలన్నారు. గత మూడు విడతలుగా బకాయి ఉన్న కరువు భత్యం చెల్లించాలని, పెండింగ్లో ఉన్న ఎరియర్ బిల్స్ విడుదల చేయాలని, జిపిఎఫ్, టీఎస్జీఎల్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన జాతీయ విద్యా విధానం దేశ సమైక్యతకు, రాజ్యాంగ విలువలకు ప్రమాదమని దాన్ని విరమించుకోవాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి వెంకన్న మాట్లాడుతూ సిపిఎస్ విధానం ఉద్యోగులకు, ప్రభుత్వాలకు కూడా భారం అని దాన్ని రద్దు చేయాలని కోరారు. పంజాబ్, రాజస్థాన్, చత్తీస్గఢ్ రాష్ట్రాలు సిపిఎస్ ని రద్దు చేశారని, బెంగాల్లో గతం నుంచే పాత పెన్షన్ విధానం అమల వుతుందని, పీఎఫ్ఆర్డీఏ చట్టాన్ని రద్దుచేసి, దేశవ్యాప్తంగా పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. అనంతరం ఎం.శ్రీనివాసరావు ఎన్నికల అధికారిగా రాబోయే సంవత్సరానికి నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వి.నరసింహారావు, చాట్ల రోజా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కే.సాంబమూర్తి, కే.పద్మజ కోశాధికారిగా ఎండి షరీఫ్ , కార్యదర్శులుగా ఎం.రాంబాబు, సాంబశివయ్య, ఉపేందర్ రావు, అనురాధ, నాగమణి, షాబుద్దీన్, శ్యామ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బాధ్యలు ఉద్దండు షరీఫ్, కుటుంబారావు, యుగంధర్ , వెంకటరత్నం, నాగేశ్వరరావు పాల్గొన్నారు.





## మాజీ మంత్రి తుమ్మల

# అడుగులు ఎటువైపు



**కెరటం న్యూస్, ప్రత్యేకం**

తుమ్మల నాగేశ్వరరావు. మాజీమంత్రి. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశంతో రాజకీయ జీవితం ప్రారంభించిన తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి సుదీర్ఘకాలం మంత్రిగా పనిచేసిన నాయకుడు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏజెన్సీ ప్రాంతం తో సహా మైదాన ప్రాంతం మొత్తం అభివృద్ధి జాడలకు తుమ్మలను చిరునామాగా చెప్తారు. తెలుగుదేశంతో తన రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించిన తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి, ఖమ్మం, పాలేరు నియోజకవర్గం ల నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు సహా ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాబినెట్లో సైతం మంత్రిగా సేవలందించారు. భారీ నీటిపారుదల, ఎక్సైజ్, రోడ్లు భవనాలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేశారు,. తన హయాంలో పనిచేసిన ఐఏఎస్ ఐపీఎస్ అధికారులతో మంచి స్నేహ సంబంధాలను నెరపిన తుమ్మల నాగేశ్వరరావు మాటను ఇప్పటికీ ఎక్కడున్నా ఆ ఉన్నతాధికారులు కాదనలేరన్నది జనం మాట. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలు జాతీయ రహదారుల అభివృద్ధి తాను రహదారులు భవనాల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు మొదలుపెట్టినా, ఎమ్మెల్యేగా ఓటమిపాలైనప్పటికీ తాను మొదలుపెట్టిన ప్రాజెక్టులు అన్నిటిని పూర్తి చేయించగలిగారు. ఏ పనైనా అనుకున్న తడవే పూర్తి చేయడానికి తన వంతుగా శ్రమించే తుమ్మల నాగేశ్వరరావు పని విధానం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అందరికీ సుపరిచితమే. 2018 డిసెంబర్లో జరిగిన ఎన్నికలలో పాలేరు నుంచి ఓటమిపాలైన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. గత కొంతకాలంగా పాలేరు నియోజ కవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ వస్తున్నారు. అయితే అక్కడ కాంగ్రెస్ నుంచి గెలిచిన కందాల ఉపేందర్రెడ్డి అనంతర కాలంలో టిఆర్ఎస్ లో చేరి వచ్చే ఎన్నికల్లో సైతం తానే అధికార పార్టీ అభ్యర్థిని పదేపదే ప్రకటించు కుంటున్నారు. ఈ నేపథ్యంలో మరి తుమ్మల నాగేశ్వరరావుకు పార్టీ అభ్యర్థిత్వం దక్కుతుందా లేదా అన్నది ప్రశ్నగా మారుతుంది. అయితే ఆయనను కాంగ్రెస్ లోకి రావాలని.. తామంతా ఏకతాటిపైకి వచ్చి ఆయనను గెలిపించు కుంటామని పాలేరులోని పాత టిడిపి పాత కాంగ్రెస్ క్యాడర్ ఈ మధ్యకాలంలో ఆయనకు ఒక ప్రపోజల్ పెట్టింది. దీనిపై ఆయన దాదాపు మౌనాన్ని ఆశ్రయించారు. అయితే తాజాగా జరిగిన ఓ సంఘటన ఆయన అడుగులు ఎటుపడతాయో అన్న ఒక కొత్త కోణాన్ని ఆవిష్కరించింది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలను తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకత్వం ఘనంగా నిర్వహించింది. పార్టీలకు అతీతంగా అనేక మంది నాయకులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. సత్తుపల్లి నియోజకవర్గంలో విస్తృతమైన కేడర్, అనుచర వర్గం ఉన్న తుమ్మల నాగేశ్వరరావును సహజంగానే గౌరవిస్తుంటారు. ఈ నియోజకవర్గంలో ఉన్న టిడిపి శ్రేణులు, టిఆర్ఎస్ శ్రేణులు కలిసి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఘనంగా ఆహ్వానం పలికారు. వేంసూరులోని ఎన్టీఆర్ కెనాల్ వద్ద ఈ సందర్భంగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముందు భారీగా ర్యాలీ నిర్వహించి బల ప్రదర్శన కూడా చేశారు. ఒక మాటలో చెప్పాలంటే ఈ కార్యక్రమం అంతా తుమ్మల అనుచరులు ముందుండి నడిపించినట్టు భావించొచ్చు. తమ అభిమాన నాయకుని ఆలోచనలను ప్రభావితం చేయడానికి ఈ మాజీ మంత్రి అనుచరులు తీవ్రంగా శ్రమిస్తున్నట్టు అర్థమవుతుంది. పీసీసీ అధ్యక్షునిగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి సైతం పలుమార్లు తుమ్మల నాగేశ్వరరావును తమ పార్టీలోకి ఆహ్వానించినట్లు వినికిడి. టిఆర్ఎస్ లో సరైన బెర్త్ దొరకని పక్షంలో ఆయన కాంగ్రెస్ లోకి వెళ్లడం ఏ మాత్రం తప్పు కాదని, సమకాలీన రాజకీయాల్లో ఇది చాలా సాధారణ విషయమేనని ఆయన అనుచరులు చెబుతూ వస్తున్నారు. తమ రాజకీయ భవితవ్యం ప్రశ్నగా మారిన పరిస్థితుల్లో తెదేపా శ్రేణులు కూడా తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ వైపు అడుగులు వేస్తే బాగుంటుందన్న ధోరణిలో వ్యవహరిస్తున్నాయి. దీనికి ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను వేదిక చేసుకున్నట్లు అర్థమవుతుంది. ఈ సందర్భంగా జరిగిన సభలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భావోద్వేగంతో ప్రసంగిస్తూ తనకు రాజకీయ భిక్ష పెట్టిన ఎన్టీఆర్ను పదేపదే స్మరించుకున్నారు. అయితే ఈ సభలో పదేపదే తుమ్మల నాగేశ్వరరావుకు జేజేలు పలుకుతూ స్వాగతం పలికిన శ్రేణులు.. అదే సమయంలో బ్యాగ్రౌండ్ మ్యూజిక్ గా వచ్చిన 'కదలిరండి తెలుగుదేశ కార్యకర్తలారా అన్న.. ' గీతం ఒకసారిగా అందరినీ గతంలోకి తీసుకెళ్లినట్లు అయిందని కొందరు నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఉద్దేశపూర్వకంగా జరిగిన కాకతాళియంగా జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక ప్రభావిత శక్తిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు అడుగులు ఎటుపడతాయి అన్నది ఇప్పుడు ఒక పెద్ద చర్చగా మారింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని దాదాపు అన్ని నియోజకవర్గాల్లో తనకంటూ అనుచర వర్గం అభిమానులను సంపాదించుకున్న ఈ మాజీ మంత్రి తీసుకునే లైన్ భవిష్యత్ రాజకీయాలను తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. అయితే ముఖ్యమంత్రి కేసీఆర్ తో ఆయనకున్న అనుబంధం తెలిసిన ఎవరైనా ఇది అంత తేలిగ్గా జరిగే విషయం కాదని గ్రహించగలుగుతారు . ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బలమైన సామాజిక వర్గ నేపథ్యం, విస్తృతమైన ప్రజా సంబంధాలు, బలమైన క్యాడర్, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఈ మాజీ మంత్రిని ఎటువైపు నడిపిస్తాయి అన్నది కాలం సమాధానం చెప్పాల్సి ఉంది. అయితే తాజాగా చోటు చేసుకున్న ఈ వేంసూరు ఘటన సరికొత్త దిశగా అడుగులు వేయిస్తుందన్న చర్చ కూడా నడుస్తోంది.



వ్యాసకర్త- జి.శ్రీనివాసరెడ్డి
సీనియర్ జర్నలిస్టు ఖమ్మం

## జాగృత్ న్యూరో మెడికల్ క్యాంపుకు

# విశేష ఆదరణ



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

ఖమ్మంనగరం నడిబొడ్డున గల జాగృత్ గ్యాస్ట్రో, న్యూరో, యూరో, ఎండోక్రైన్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో శనివారం నిర్వహించిన న్యూరో క్యాంపుకు విశేష ఆదరణ లభించింది. ప్రపంచ పక్షవాత (వరల్డ్ బ్రెయిన్ స్ట్రోక్) దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ క్యాంపులో మెదడుకు సంబంధించిన వివిధ రుగ్మతలపై కేవలం రూ.3000రూపాయల విలువైన పరీక్షలను కేవలం రూ.600రూపాయిలకే తలపెట్టారు. ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఐదు గంటల వరకు సాగిన ఈ క్యాంపులో సుమారు 250 మందికి పైగా హాజరయ్యారు. కాగా స్క్రీనింగ్ టెస్ట్ లో సుమారు 50 మందికి బ్రెయిన్ స్ట్రోక్ కు ఉన్నట్లు తొలిసారిగా నిర్ధారించడం జరిగింది. అదేవిధంగా 20 మందికి బీపీ, ముప్పై మందికి షుగరు, 20 మందికీ కొలెస్ట్రాల్, 10 మందికీ హార్ట్ ప్రాబ్లం ఉన్నట్లు తొలిసారిగా ఈ పరీక్ష ద్వారా నిర్ధారించడం జరిగింది. డాక్టర్ రాజశేఖర్ గౌడ్, డాక్టర్ నిఖిల్ రేపాక లా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్. పరదేశి, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ మనోజ్, డాక్టర్ శ్రీకాంత్, పిఆర్ఓలు నవీన్, కళ్యాణ్, బాబు, సతీష్ ఆసుపత్రి సిబ్బంది ఫాతిమా, బేబీ, కృష్ణ వాసు లోకేష్ కళ్యాణ్, వెంకట్ ,భాగ్యలక్ష్మి, కృష్ణ, నర్సింహ రావు, స్వీటీ, జబ్బార్,రమేష్, లాబ్ సిబ్బంది స్వప్న, ఉపేందర్, సాయి, శ్రీను, కళ్యాణ్, మెడికల్ సిబ్బంది కిరణ్, సాయి, లక్ష్మి, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడులో గాంధీనగర్

# తెరాస నేతల ప్రచారం

**చింతకాని, కెరటం న్యూస్**

మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో తెరాస అభ్యర్థి కూసుకుంట్ల. ప్రభాకర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ మునుగోడు మండలం కల్వకుంట్ల గ్రామంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల. కమల్ రాజు ఆద్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా చింతకాని మండలం గాంధీనగర్ గ్రామ తెరాస నాయకులు ఇంటింటికి వెళ్లి కూసుకుంట్ల. ప్రభాకర్ రెడ్డి గెలుపు కొరకు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు కాళంగి.డేవిడ్ ఎస్.కే ఖాసీం, మ్రర్రి. ప్రకాశ్ బూరుగడ్డ లక్ష్మీ నారాయణ, రామాల రమేష్, కోసూరి వీరబాబు, యండి మైబెల్లీ ఖాన్, దేవళ్ళ సతీష్, యండీ బాబా, పాపబత్తిని నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



# దుకాణాదారులు న్యాయబద్ధంగా అమ్మకాలు జరపాలి



కొండా.చరణ్

**చర్ల, కెరటం న్యూస్**

చర్ల మండలంలో పెట్రోల్ డీజిల్ ని చిరుదుకాణా దారులకు బంకులో పొయ్యెదని ఇటీవల తహశీల్దార్ హుకుం జారిచెయ్యడం వల్ల దుకాణాధారుల మరియు ప్రజలు పడుతున్న ఇబ్బందులను టీఎస్ఎస్‌యూ రాష్ట్ర నాయకత్వం ఎమ్మోర్వోకి తెలియజెయ్యడం జరిగింది. రెవెన్యూ అధికారుల కి ఎమ్మార్వో కి జరిగిన చర్చల ఫలితంగా స్పందించిన తహశీల్దార్ పరిస్థితి ని అర్థంచేసుకొని వచ్చేనెల ఒకటవ థారికునుండి దుకాణాధారులు బంకులో పెట్రోల్ డీజిల్ కొనుగోలు చేసుకోవచ్చని తెలియజేయ్యడం జరిగింది. అనంతరం టీఎస్ఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కొండా.చరణ్ మాట్లాడుతూ స్పందించిన టీఎస్ఎస్‌యూ కు ధన్యవాదాలు తెలియజేసారు. ఐక్యంగా ఉండి పోరాడటం ద్వారా అన్ని సమస్యలు పరిస్కారం అవుతాయని దుకాణాదారులని ఉద్దేశించి మాట్లాడారు. అధికారులు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం పరుచుకోవాలని అన్నారు. అధిక ధరలు అమ్మిన వారిపై తహసీల్దార్ చర్యలు తీసుకుంటామని అన్నారని అందుకు తావులేకుండా న్యాయబద్ధంగా అమ్మకాలు జరిపి ప్రజల అవసరాలు తీర్చాలని అన్నారు.. ఈ సమస్య పరిస్కారానికి సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్ లో టీఎస్ఎస్‌యూ ఆధ్వర్యంలో జరిగే చిరు దుకానదారుల ఐక్య సమ్మేళనా సభకి దుకానదారులందరు తప్పక హాజరు కావాలని పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..తెల్లం

**దుమ్ముగూడెం: అక్టోబర్ 29 కెరటం న్యూస్ :**

ప్రతీ కార్యకర్తా బి ఆర్ ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఇప్పటి నుండే పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకుపోవాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ . తెల్లం.వెంకట్రావు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో లక్ష్మీనగరం గ్రామ కమిటీ సమావేశం పట్టణ కార్యదర్శి డింగి. నాగేశ్వర్ రెడ్డి అధ్యక్షత న జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ" భద్రాచలం నియజకవర్గంలో మన ఎమ్మెల్యే ప్రాతినిధ్యం లేకపోవటంతో అభివృద్ధి కుంటుపడుతోందని, రానున్న ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ ఆభ్యర్థి గెలిచే విదంగా ప్రతీ కార్యకర్త ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమపథకాలను ప్రజలకు వివరిస్తూ చైతన్యం చేయాలని అన్నారు. ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానానని ఏ కార్యకర్త, అధైర్య పడవద్దని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ అధ్యక్ష కార్యదర్శులు అన్నె.సత్యనారాయణ మూర్తి, కణితి రాముడు, ఉఎంపిపి రేసు.లక్ష్మీ, అధికార ప్రతినిధి ఎండి. జానీపాషా, ఎంపీ టి సి లు మద్ది. వనజ, మడకం. రామారావు, సర్పంచ్ సోడి. జ్యోతి, నాయకులు అల్లాడి. వెంకటేష్, మద్ది.రాము, అయ్యపురెడ్డి. శ్రీధర్, రబ్బానీ, అనిల్, నాగేందర్ రెడ్డి, పొడుతూరి. నాగరాజు, చిన్నబాబు, జీరి.సత్యన్నారాయణ రెడ్డి, దేగల.రవి, మోతకూరి. ఏసు, తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ పాలనలో మహిళలపై పెరుగుతున్న దాడులు

## ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మీ




**భద్రాచలం, కెరటం న్యూస్**

ఉత్తర ప్రదేశ్ లో 13 ఏళ్ల మైనార్టీ బాలిక పై అత్యాచారాన్ని ఖండిస్తూ ఐద్వా భద్రాచలం పట్టణ కమిటీఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. యు జ్యోతి అధ్యక్షతన జరిగిన సభలో ఐద్వా పట్టణ కార్యదర్శి డి. సీతాలక్ష్మి మాట్లాడుతూ దేశంలో రోజురోజుకీ మహిళలపై అత్యాచారాలు, దాడులు పెరుగుతున్నాయని వాటిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ భేటీ పడావో- బేటి బచావో కేవలం నినాదంగా మాత్రమే మిగిలిందని అన్నారు. మొన్న హైదరాబాదులోని ఎల్కేజీ అమ్మాయిపై, నిన్న ఉత్తర ప్రదేశ్ లో 13 ఏళ్ల బాలికపై అత్యాచారాలు జరగటం దారుణమని అత్యాచారం చేసిన దుండగులను అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు యన్ లీలావతి, పట్టణ నాయకులు జీవనజ్యోతి, సిహెచ్ రమణ, గుండుజు రాధా, ధనలక్ష్మి, జయ, సుశీల, చోటిమా, రమణ, జీ నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు..

# మునుగోడు ప్రచారంలో భద్రాద్రి కాంగ్రెస్ నాయకులు

**భద్రాచలం, కెరటం న్యూస్**

మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా అన్ని విధాల కాంగ్రెస్ శ్రేణులను సమన్వయపరుస్తూ....కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తూ...మునుగోడు మండలం లోని కొరిటికల్ గ్రామం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి తో కలిసి టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్ మరియు నల్లపు దుర్గాప్రసాద్ ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో సైతం ఉత్తేజాన్ని నింపుతూ, ప్రచారాన్ని ముందుకు నడిపిస్తున్నరు.



# పట్టణం లో వాహనాలు తనిఖీలు

## పలు వార్డులలో స్థల సేకరణ పరిశీలించిన చైర్పర్సన్



**భద్రాచలం, కెరటం న్యూస్**

భద్రాచలం భద్రాచల పట్టణం ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టడం జరిగింది ఇందులో ముఖ్యంగా ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్ లేని వాహనాలు మరియు గతంలో ట్రాఫిక్ చలానాలు పెండింగ్లో ఉన్న అటువంటి వాటిని కట్టించడం జరుగుతుంది. ప్రతి ఒక్కరూ వాహనాలను చిన్న పిల్లలకు నడుపుటకు ఇవ్వవద్దని హెచ్చరికగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భద్రాచలం ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ వి.యస్ రావ్ ఏఎస్ఐ వెంకటేశ్వర్లు మరియు వారి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# సెమినార్ ను జయప్రదం చేయండి

## సీఐటీయూ జిల్లా నాయకులు ఎంబి నర్సారెడ్డి

**భద్రాచలం, కెరటం న్యూస్**

భద్రాచలం పట్టణం ఫుట్పాత్ పానీ పూరి తోపుడు బండ్లు కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో నర్సారెడ్డి మాట్లాడుతూ పానీ పూరి మరియు ఫుట్ పాత్ టిఫిన్ బండ్లు కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని చిరు వ్యాపారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణ సౌకర్యాలు కల్పించాలని కరోనా కాలంలో మరియు ఇతర తుఫాను వరదల సందర్భంగా ఫుట్ పాత్ వ్యాపారాలు నడవక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఇటువంటి వారికి కనీసం ఇంటి అద్దకట్టుకోవడం కూడా భారంగా మారిందని ఈ కుటుంబాలకు అండగా ప్రభుత్వం చిరు వ్యాపారాలు చేసుకోవడం కోసం వడ్డీ లేకుండా రుణాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు భద్రాచలం పట్టణ కమిటీ ఫుట్ పాత్ వ్యాపారులకు ఎప్పుడూ సమస్య వచ్చినా అండగా ఉంటుందని ఆయన అన్నారు . కార్మికులకు అండగా ఉండే సిఐటియు జిల్లా మహాసభలు నవంబర్ 16 17 భద్రాచలంలో జరుగుతున్న సందర్భంగా నవంబర్ 1. తేదీన ప్రభుత్వ విధానాలు ఉద్యోగులు కార్మికులు పై ప్రభావం అనే అంశం పైన సెమినార్ జరుగుతుందని ఈ సెమినార్ ముఖ్య వక్త గా సిఐటియు రాష్ట్ర నాయకులు ఎస్ వీరయ్య హాజరవుతున్నారని కావున కార్మికులందరూ హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళ పట్టణ కన్వీనర్ మర్లపాటి రేణుక సిఐటియు పట్టణ నాయకులు. ఎన్ .నాగరాజు జి.లక్ష్మీకాంత్ యూనియన్ పానీ పూరి తోపుడుబండ్ల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ సాయి.తదితరులు పాల్గొన్నారు



చదవండి, చదివించండి
కెరటం న్యూస్

# గ్రీన్ భద్రాద్రి సేవలు చిరస్మరణీయం

## ఏ.ఎస్పీ రోహిత్‌రాజ్



**భద్రాచలం కెరటం న్యూస్**

గ్రీన్ భద్రాద్రి వారు చేపట్టిన మిద్దెతోటల పెంపకం పై అవాహన మరియు మిద్దెతోటల పెంపకం దారులకు కూరగాయల విత్తనాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏ.ఎస్.పి రోహిత్ రాజ్ మాట్లాడుతూ గ్రీన్ భద్రాద్రి వారు అవిశ్రాంతంగా 2012 మొక్కలు నాటి, వాటిని సంరక్షణ చేస్తూ భద్రాచలాన్ని పచ్చని భద్రాద్రి గా మార్చటానికి కృషి చేస్తూ మరోక అడుగు ముందుకు వేసి మిద్దెతోటల ఔత్సాహికులకు అవగాహన కల్పించటం, కూరగాయల విత్తనాలు ఉచిత పంపిణీ చేయటం వంటి కార్యక్రమాలు చేయటం వలన గ్రీన్ భద్రాద్రి సంస్థ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అంతేకాక కుండీలలో మొక్కలు పెంపకం వంటి చక్కటి కార్యక్రమాలు చేస్తున్న గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ మిద్దెతోటల ఔత్సాహికులు ఎవరైనా ఉంటే మమ్మల్ని సంప్రదించవచ్చని వారికి మన మిద్దె ఏమాత్రం దెబ్బతినకుండా, కాలవలసిన సాంకేతిక సలహాలు, విత్తనాలు అందించగలమని , మనం పండించిన కూరగాయలు మనమే తినటం మానసికంగా, ఆరోగ్య పరంగా చాలా మంచిదని తెలియజేసారు. ఔత్సాహికులు ఎవరైనా ఉంటే ఈక్రింద తెలియజేసిన నంబర్లను సంప్రదించటం ద్వారా మీరు మరింత సమాచారాన్ని పొందవచ్చని తెలియజేసారు.

**మొబైల్ నం.9885183550, 9059307455.** ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు కామిశెట్టి కృష్ణార్జునరావు, ప్రధాన కార్యదర్శి చారుగుళ్ళ వెంకట నాగభూషణం, కోశాధికారి శ్రీరంగం సంపత్, ఫౌండర్ బొలిశెట్టి రంగారావు, ట్రస్ట్ అధ్యక్షులు ఏగి సూర్యనారాయణ, గౌరవాధ్యక్షులు పల్లింటి దేశప్ప , డా.గోళ్ళ భూపతి రావు, భోణాల నాగ సూర్యనారాయణ, బోగాల శ్రీనివాస రెడ్డి, అబ్రహాం, భీమవరపు వెంకట రెడ్డి, మునికేశవ్ , శ్రీమహాలక్ష్మి, గంగాధర వీరయ్య, ఉమా శంకరనాయుడు, ఉప్పాడ రాంప్రసాద్ రెడ్డి, తంగేటి కృష్ణ, పి.ఆర్.ఓ. కడాలి నాగరాజు, పూసం రవికుమారి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# దళితబందు పేరుతో జరుగుతున్న అక్రమాలు ఆపాలి

**దుమ్ముగూడెం అక్టోబర్ 29 కెరటం న్యూస్**

లక్ష్మీనగరం బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఎస్సి సెల్ సమావేశంలో జరిగింది ఈ సమావేశంలో ముఖ్య.అతిథులు గా పాల్గొన్న బి ఆర్ ఎస్ పార్టీ ఎస్సి సెల్ దుమ్ముగూడెం మండల అధ్యక్షకార్యదర్శులు మోతుకూరి శ్రీకాంత్, పొడుతురి నాగరాజు లు మాట్లాడుతూ, తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి కె సి ఆర్ రాష్ట్రం లో దళితులలో పేదరికాన్ని పారద్రోలేందుకు రాష్ట్రం లో పేదరికాన్ని అనుభవిస్తున్న దళిత సమాజాన్ని ఆర్థికంగా ఎదగాలన్న లక్ష్యం తో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం ను కొందరు స్వార్ధ రాజకీయ పరులు భద్రాచలం నియోజకవర్గంలో దళితులను ప్రలోభాలకు గురి చేస్తూ పథకం ను పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. తమస్వార్థం కొరకు దళిత బంధు పథకం ఇప్పిస్తామని డబ్బులు దండుకుటున్నారని పథకం యొక్క లక్ష్యం నీరుకార్చే విధంగా దళారులు మోసాలకు గురిచేస్తున్నారని ఇటువంటి వారిని నమ్మవొద్దని అన్నారు రాష్ట్రం లో ప్రతి నియోజకవర్గనికి 100 యూనిట్లు మొదటి విడతగా ఇవ్వటం జరిగిందని, వాటిని స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఇవ్వటం జరిగిందని తెలిపారు రెండవ దఫాగా నియోజకవర్గానికి 500 యూనిట్లు విడుదల చేయనున్నట్లు. ప్రభుత్వం ప్రకటన చేసిందే తప్ప ఇంకా లబ్ధిదారుల ఎంపికకు నోటిఫికేషన్ ప్రభుత్వం ఇవ్వలేదని అయినప్పటికీ మొదటిగా లబ్దిపొందిన వారిలో కొందరు గ్రామాలలో ఈ పథకం మేమైతేనే ఇప్పిస్తాం మా వల్లనే అవుతుంది అంటూ అమాయకులను ప్రలోభాలకు గురిచేస్తున్నరని అటువంటి వారిమాటలు నమ్మి మోసపోవొద్దని హితవుపలికారు ప్రభుత్వం దళితబందు రెండవసారి నోటిఫికేషన్ వచ్చేవరకు ఎవరి ప్రలోభాలకు గురికావొద్దని ఎవరిని నమ్మిమోసపోవొద్దని కచ్చితంగా ప్రతి కుటుంబానికి దళితబందు వస్తుందని టి ఆర్ ఎస్ ప్రభుత్వం వలనే సాధ్యపడుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ కచ్చితంగా ప్రతి దళిత కుటుంబాన్ని లక్షాధికారులను చేస్తారని ఈ పథకం ను తెలంగాణ ప్రభుత్వం దశలవారీగా అమలుచేస్తుంది. ఇది నిరంతర ప్రక్రియగా అమలు అవుతుందని అన్ననారు ఈ పద కానికి ఎ టువంటి డకుమెంట్స్ అవసరం ఉండదని దళారులు డకుమెంట్స్ చార్జీల పేరుతో ఒక్కొక్కరి వద్దనుండి యాభై వేలారూపాయలను అక్రమంగా వొసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఇటువంటి అక్రమ వసూళ్లకు పాల్పడే వారి నుండి జాగ్రత్తగా ఉండాలని అన్నారు లబ్దిదారులకు కులము ఆదాయం ఆధార్ కార్డ్ ద్వారానే ఎంపిక జరుగుతుందని దళారుల మోసపూరిత మాటలతో అమాయక దళితులను ప్రలోభాలకు గురిచేస్తు వొసూళ్లకు పాల్పడుతున్నారని వారి మాటలు నమ్మ వొద్దని ఈపథకం లో నైపుణ్యత కలిగిన యూనిట్లను ఎంపికచేసుకొని ఆర్థికంగా ఉన్నతస్థాయికి చేరుకోవాలని విజ్ఞప్తి .ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు జీలకర్ర గంగరాజు,ఎస్సి సెల్ నాయకులు కొప్పుల సాగర్,కంచర్ల కమలాకర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉల్లాస్ ట్రస్ట్ వారి బహుమతులు



**మధిర కెరటం న్యూస్**

మధిర సిపిఎస్ విద్యార్థులకు ఉల్లాసట్రస్ట్ ప్రోత్సాహక ఉపకార వేతనాలు శనివారం అందించారు. ఉల్లాస్ ట్రస్ట్ హైదరాబాదు కు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ వికాస్ చౌదరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిపిఎస్ మధిరకు చెందిన పదిమంది విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున ప్రోత్సాహక స్కాలర్ షిప్ లను చెక్కుల రూపం లో అందించడం జరిగింది. పాఠశాల అభివృద్ధికై ప్రధానోపాధ్యాయులు ప్రభు దయాళ్ మరియు సిబ్బంది చేస్తున్న కృషిని గమనించి ప్రతి ఏట ఈ విద్యార్థులు బీద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్నానని తెలిపారు. ప్రోత్సాహక ఉపకార వేతనం పొందిన విద్యార్థులు ఉల్లాస్ ట్రస్ట్ నిర్వాహకుల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ

# అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**మధిర కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వనమా వేణుగోపాలరావు(సూరి ) పుట్టినరోజు వేడుకలను శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం నందు మధిర ఆర్యవైశ్య ప్రముఖులు ఘనంగా నిర్వహించారు. జన్మదిన పురస్కరించుకొని ఆర్కే ఫౌండేషన్ అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం తో పాటుగా పలు సేవా కార్యక్రమాలను ఆర్యవైశ్యులు, అభిమానులు నిర్వహించారు.

# పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**మధిర కెరటం న్యూస్**

మధిర మండల పరిధిలోని మాటూరు గ్రామంలో పలు పంటలను వ్యవసాయ అధికారులు శనివారం పరిశీలించారు. మిరప ,వరి , పత్తి పంటల్లో వచ్చు తెగుళ్ల వాటికి సంబంధించిన నివారణ చర్యలను రైతులకు సూచించారు .ఈ పంటలను పరిశీలించిన వారిలోమధిర వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ సైంటిస్ట్ రుక్మిణి, మండల వ్యవసాయ అధికారి డీఏన్ కే శ్రీనివాసరావు , గ్రామ రైతులు పాల్గొన్నారు.

